# ఛందస్సు

**1. చంపకమాల :**

1) ప్రతి పాదానికి 21 అక్షరాలు ఉంటాయి.

2) ప్రతి పాదానికి వరుసగా 'న, జ, భ, జ, జ, జ, ర' అనే గణాలు ఉంటాయి.

3) ప్రతి పాదానికి 11 వ అక్షరం యతిమైత్రి కలిగి ఉంటుంది.

4) నాలుగు పాదాలలోనూ ప్రాసనియమం ఉంటుంది.

5) పద్యంలో నాలుగు పాదాలు ఉంటాయి.

6) నాలుగు పాదాలకు లక్షణాలు సమానం.

ఉదా :

| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
|---|---|---|---|---|---|---|
| హరిపె | కలించి | తెచ్చివి | హగాధి | పుపైని | డియెన్ము | దంబునన్ |
| న | జ | భ | జ | జ | జ | ర |

**యతిమైత్రి :** 1–11 వ అక్షరాలకు మొదటి అక్షరం "హ" కు, 11 వ అక్షరమైన 'గా లోని 'అ' కి యతిమైత్రి.

**2. మత్తేభం :**

1) ప్రతి పాదానికి 20 అక్షరాలు ఉంటాయి.

2) ప్రతి పాదానికి వరుసగా 'స, భ, ర, న, మ, య, వ' అనే గణాలు ఉంటాయి.

3) ప్రతి పాదంలో 14 వ అక్షరం యతిమైత్రి కలిగి ఉంటుంది.

4) పద్యము నాలుగు పాదాలలోనూ, ప్రాసనియమం ఉంటుంది.

5) పద్యములో నాలుగు పాదములు ఉంటాయి.

6) నాలుగు పాదాలకు లక్షణాలు సమానం.

**ఉదా :**

| I I U | U I I | U U U | I I I | U U U | I U U | I U |
|---|---|---|---|---|---|---|
| విడుకో | పంబిదె | శాంతిగై | కొనుము | వాగ్వివా | దమింతే | టికిన్ |
| స | భ | ర | న | మ | య | వ |

**యతిమైత్రి :** 1–14 వ అక్షరాలకు మొదటి అక్షరం "వి" కి, 14 వ అక్షరం 'గ్వే లో వీ' కి యతిమైత్రి.

**3. ఆటవెలది :**

1) ఈ పద్యంలో నాలుగు పాదాలు ఉంటాయి.

2) 1 – 3 పాదాల్లో వరుసగా మూడు సూర్య గణాలు తరువాత రెండు ఇంద్ర గణాలు. రెండు, నాలుగు పాదాల్లో ఐదు సూర్య గణాలు ఉంటాయి.

www.sakshieducation.com

3) ప్రతి పాదంలోనూ 1- 4 గణాల మొదటి అక్షరాలకు యతిమైత్రి ఉంటుంది.

4) యతికి బదులు ప్రాసయతిని పాటించవచ్చును.

5) ప్రాసనియమం ఉండదు.

ఉదా :

| | | | | |
|---|---|---|---|---|
| U I | U I | U I | U I U | U I I |
| మేడి | పండు | చూడ | మేలిమై | యుండును |
| హ | హ | హ | ర | భ |
| U I | U I | U I | I I I | U I |
| పొట్ట | విచ్చి | చూడ | పురుగు | లుండు |
| హ | హ | హ | న | హ |

**గమనిక** : 'గలము' అనే సూర్యగణాన్ని 'హలము' అని కూడా పిలుస్తారు.

**యతిమైత్రి :** మొదటి పాదములో 1-4 గణాద్యక్షరాలు; మే - మే లకు రెండవ పాదములో 1-4 గణాద్యక్షరాలు; పొ - పు - లకు యతిమైత్రి.

## ఛందస్సు - ఏకవాక్య ప్రశ్నలు

**[XII] ఛందస్సు - ఏక వాక్య ప్రశ్నలు :**

**1. 'ఛందస్సు' అంటే ఏమిటి ?**

జ. పద్య లక్షణాలను వివరించే శాస్త్రమును 'ఛందస్సు' అంటారు.

**2. 'యతి' అంటే ఏమిటి ?**

జ. పద్యపాదములోని మొదటి అక్షరాన్ని 'యతి' అంటారు.

**3. 'ప్రాస నియమం' అంటే ఏమిటి ?**

జ. పద్యంలోని నాలుగుపాదాల్లోనూ రెండవ అక్షరంగా ఒక హల్లును ప్రయోగించడాన్ని 'ప్రాసనియమం' అంటారు.

**4. ఉత్పలమాలలో ఎన్నో అక్షరానికి యతిస్థానం ఉంటుంది ?**

జ. ఉత్పలమాలలో, 10వ అక్షరానికి యతిస్థానం ఉంటుంది.

**5. చంపకమాలలో గణాలు ఏవి ?**

జ. చంపకమాలలో, 'న, జ, భ, జ, జ, ర' అనే గణాలు ఉంటాయి.

**6. చంపకమాలలో ఎన్నో అక్షరానికి యతిస్థానం ఉంటుంది ?**

జ. చంపకమాలలో 11వ అక్షరానికి యతిస్థానం ఉంటుంది.

**7. శార్దూలంలో గణాలు ఏవి ?**

జ. శార్దూల పద్యంలో, 'మ, స, జ, స, త, త, గ' అనే గణాలు ఉంటాయి.

**8. మత్తేభ పద్యానికి గణాలు ఏవి ?**

జ. మత్తేభ పద్యపాదంలో 'స, భ, ర, న, మ, య, వ' అనే గణాలు ఉంటాయి.



www.sakshieducation.com

www.sakshieducation.com

**9. కంద పద్యానికి గల ప్రసిద్ధి ఏది ?**

జ. 'కందం రాసిన వాడే కవి' అని, కంద పద్యానికి ప్రసిద్ధి.

**10. వేమనకు ఇష్టమైన పద్యం ఏది ?**

జ. వేమన కవికి ఇష్టమైన పద్యం 'ఆటవెలది'.

**11. ఆటవెలది 2,4 పాదాల్లో ఏ గణాలు ఉండాలి ?**

జ. ఆటవెలది 2, 4 పాదాల్లో, ఐదేసి సూర్యగణాలు ఉండాలి.

www.sakshieducation.com

**12. సీస పద్యానికి అనుబంధంగా చేరే పద్యాలు ఏవి ?**

జ. సీస పద్యానికి అనుబంధంగా తేటగీతి కాని, ఆటవెలది కాని చేర్చాలి.